# మానవుడు

—వసన్నైపల్లి గోపాలకృష్ణ

"ఇదే చివరి వార్నింగు

బల్ల మీద గట్టిగా గుద్ది మరీ చెప్పాడు మీసాలతను

వణికిపోతూ తల ఊపాడు అప్పారావు

విస విసా నడుచుకుంటూ వెళ్ళిపోయాడతను

నిస్సత్తుగా కుర్చీలో కూలబడ్డాడు అప్పారావు

ఆఫీసులో మిగిలిన స్టాఫ్ ఇదేమీ పట్టించుకొన్నట్లు లేదు అలవాటైన సినే అన్నట్లు తమ పనులలో తామున్నారు

ఈ పని సాయంకాలంలోగా పూర్తి చెయ్యాలోయ్ ఆ బి సెక్షన్ గుర్నాదం అర్జెంటుగా సెలవు పెట్టేసాడు వెంటనే చెయ్యమని ఆఫీసరు గారు చెప్పారు సెక్షనాఫీసరు ఫైల్‌ని అప్పారావు ముందు పడేసి సమాదానం కోసం ఎదురు చూడకుండా వెళ్ళిపోయాడు

అప్పారావు తాను చేస్తున్నపని పక్కన పెట్టి ఆ ఫైల్‌లో పడ్డాడు

అదే మరింకో గుమాస్తా అయితే ఎస్ ఒ చేత కనీసం అర గంట బ్రతిమాలించుకొని ఉండును

మెత్తనివాడు అప్పారావు

అందుకే అందరికీ అతన్ని చూస్తే మొత్త బుద్ధి

అదిగాక అందరి దగ్గరా తీసుకున్న అప్పులు అతన్ని నిర్వీర్యం చేస్తున్నాయి ఇచ్చినది ఓ పాతిక రూపాయలైనా అతనేదో తమకు అజన్మాంతమూ బాకీ వున్నట్లు ప్రవర్తిస్తారు మిగిలినవాళ్ళు

తమ పనులు కూడ అతడికి అప్పజెప్పి తాము హాయిగా కబుర్లాడుకుంటూ ఉంటారు

అంచేత అప్పారావు ఎవర్ బిజీ

ఉదయం తొమ్మిది నుంచి రాత్రి ఎనిమిది వరకూ ఆఫీసులో నే ఉంటాడు మానవుడు అయినా ఏనాడూ తనకై తాను ఓటికి క్లెయిమ్ చేసిన పాపాన పోలేదు ఎనాడైనా ఆఫీసరు దయతలచి ఓవర్ టైమ్ ఇస్తే అదే పదివేలన్నట్లు పొంగిపోతాడు

ఒక్క రోజు కూడా అతన్ని కేంటిన్లో చూసిన గుర్తు లేదు

పోనీ సీటు దగ్గరైనా టీ తెప్పించుకుని తాగుతాడా అంటే అదీలేదు

అసలు అతని జేబులన్నీ గాలిస్తే రూపాయి డబ్బులన్నా దొరుకుతాయా అని నా అనుమానం

అతను వేసుకున్న బట్టలు ఎన్నేళ్ళ క్రిందట కుట్టించుకున్నవో! వాటిపైన చిరుగులకి వేసిన కట్లు బట్టల రంగుకన్నా కొట్టొచ్చినట్లు కనపడుతూ ఉంటాయి అయినా అతనదేదీ పట్టించుకొన్నట్లు ఉండడు

తన మీద ఎవరేమి కామెంట్లు చేసినా విననట్లే ఉంటాడు

ఎవరే పని చెప్పినా కాదనకుండా చేస్తాడు

చివరికి మంచినీళ్ళు తెమ్మని కూడా ప్యూన్‌కి చెప్పడు

అవుకన్నా సాదువయిన వ్యక్తి అప్పారావు

నేనొచ్చిన నాలుగయిదు నెలలలో అతని గురించి విన్న విషయాలివి

ఇక వాళ్ళూ, వీళ్ళు చెప్పగా తని గురించి విన్న విషయాలివి

అప్పారావు వాళ్ళ నాన్నకి ఒక్కడే కొడుకు అలాగని అతనేమైనా సుఖపడ్డాడని మీరనుకొంటే పప్పులో కాలేసినట్లే

అప్పారావుని అతర్వాత ఓ ఇద్దరాడపిల్లలనీ భూమిమీద పడేసి కన్నుమూసింది వరదాచార్యులు గారి సతీమణి

వరదాచార్యులెవరో చెప్పలేదు కదూ!

ఆయనో పౌరోహిత్యపు బ్రాహ్మడు అప్పారావుకి సాక్షాత్తూ జన్మనిచ్చిన తండ్రి భార్య చనిపోయి ఏడాది తిరక్కముందే ఒక కొడుకు కొడుకవుతాడా అంటూ రెండో పెళ్ళి చేసుకున్నాడు

మరో కొడుకయితే పుట్టలేదు కాని ఇంకో నలుగురు ఆడపిల్లలు మాత్రం పుట్టుకొచ్చారు ఆయనకి

లోకంలో ఉన్న సవతి తల్లుల కథలన్నీ సాదారణంగా ఒకటే కద ఈవిడ కూడా తానూ ఏమీ తీసిపోనట్లు అప్పారావుని అతని చెల్లెళ్ళని నానా బాదలు పెట్టింది

అప్పారావు చదువు చదవనీయకుండా పౌరోహిత్యంలో పెడదామని ఆవిడ చూసింది గానీ ఏ కళ నున్నాడో వరదాచార్యులు మాత్రం బార్య మాట ఎడ చెవిన పెట్టి అప్పారావుని ఎస్ ఎస్ ఎల్ సి వరకూ చదివించాడు

వాళ్ళ కాళ్ళు వీళ్ళ కాళ్ళూ పట్టుకుని కొడుక్కి ఉద్యోగం కూడా వేయించుకున్నాడు అదిగో అప్పటి నుంచి ప్రారంభమయ్యింది అప్పారావు గానుగెద్దు జీవితం


ఎలాగో ఇద్దరి కూతుళ్ళకి పెళ్ళిళ్ళయ్యాయనిపించి హరిమన్నాడు వరదాచార్యులు మిగిలిన నలుగురు సవతి చెల్లెళ్ళ సవతి తల్లిల బరువు అప్పారావు పైన బడింది అతనేనాడూ వీళ్ళని బరువుగా ఎంచలేదు తన బాద్యతగా తీసుకుని ఇద్దరు చెల్లెళ్ళకు పెళ్ళి చేసాడు


మిగిలిన ఇద్దరు సవతి చెల్లెళ్ళకూ పెళ్ళిళ్ళు చేయడం అతని ప్రస్తుత లక్ష్యం అతనికి ఎల్లనిస్తామని ఆడపిల్లల తండ్రులొచ్చారు గానీ అతను తిరస్కరించాడు మిగిలిన చెల్లెళ్ళ పెళ్ళిళ్ళయిన తరువాతే తన పెళ్ళని స్పష్టం చేసాడు

అతని ఏకైక జీవితాశయం చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు

ఈ గొడవలో పడి అతను తిండి కూడా సరిగ్గా తింటున్నాడో? లేదో? అయినా ఏం లాభం?

ఎవరి సుఖం కోసమయితే అతనింత





కష్టపడుతున్నాడో వాళ్ళతని కష్టాన్ని గుర్తించడంలేదు తమకేదో అన్యాయం చేస్తున్నాడన్నట్లే మాట్లాడతారు అతని చెల్లెళ్ళూ సవతి తల్లీ పెళ్ళయిన చెల్లెళ్ళలో ఎప్పుడూ ఎవతో ఒకతే పుట్టింట్లో ఉంటుంది పురుడు పేరుతో

అదిగాక అప్పారావు స్థితిని గురించి కూడా ఆలోచించకుండా ఎప్పుడూ ఏదో ఒక డిమాండు చేసే బావగార్లు!

వీటన్నిటినీ తీర్చడానికి జీతం రాళ్ళు సరిపోక అప్పుల్లో ఇరుక్కుపోయాడు అప్పారావు

అతని ఇంటి పేరేమిటో జనం మరిచిపోయారు

అప్పుల అప్పారావన్నది అతని నామదేయమయ్యింది

* * * *

అలికిడయినట్లుంటే తలెత్తి చూసాను

ఎదురుగా అప్పారావు నాకు ఆశ్చర్యమనిపించింది

ఎంచేతనంటే ఓహో అంటే ఓహో అనుకోవడమే గాని ఇంతవరకూ ఎప్పుడూ నా సీటు దగ్గరకు రాలేదు అప్పారావు

కూర్చోండి

బుద్ధిమంతుడిలా కూర్చున్నాడు

అతనేమైనా మాట్లాడతాడేమోనని ఎదురు చూసాను ఎంతసేపటికి మాట్లాడక పోవడంతో నేనే కదిపాను

చెప్పండి

ఏదో చెప్పాలనుకొని చెప్పలేక తటపటాయిస్తున్నట్లుంది అతని వాలకం చూస్తుంటే

గొంతు సర్దుకున్నాడు గాని మాట వెంటనే పెగిలి రాలేదు

ఎలాగో నోరు విప్పాడు

మీతో ఓ విషయం మాట్లాడాలి సార్!

అతనే విషయం మాట్లాడదలచుకొన్నాడో నాకర్థమయ్యింది

పదండి కేంటిన్‌కి వెళ్దాం లేస్తూ అన్నాను

మొహమాటంగా నన్ననుసరించాడతను

మనోడు కొత్త గురువు గారిని కూడ పట్టుకున్నట్లుందే! వెనకనుంచి హేళనిగా మాటలు

పొగలు కక్కుతున్న కాఫిని అతని ముందుంచి చెప్పాను

"ప్పుడు చెప్పండి విషయమేమిటో"

థ్యాంక్సు సార్ కాఫిని ఓ గుక్క తాగి క్రింద పెట్టి మళ్ళీ గొంతు సవరించుకున్నాడతను

నాకు నాకు ఓ అయిదు వందలు అప్పుగా సర్దగలరా?

ఈ ముక్కలనడానికి రెండు నిముషాలు పట్టిందతనికి

ఎందుకూ అతని వ్యక్తిగత విషయాలడగడం సభ్యత కాదని తెలిసినా అప్పు ఈయబోతున్నాను కదా అన్న అధికారమేమో ఆ ప్రశ్న నా నోట రప్పించింది

మా రెండో చెల్లి పురుటి ఖర్చుల కోసం

ఎన్నో కాన్పుట కాఫీ చప్పరిస్తూ క్యాజువల్‌గా అడిగాను

మూడోది విద్యార్థిలా చెప్పాడు

మూడో పురుడు పుట్టింట్లో కాదనుకొంటానే అప్రస్తుత ప్రసంగమయినా కావాలనే పొడిగించాను

అవును సార్! నిజానికి అత్తవారింట్లోనే జరగాలి కాని అది పల్లెటూరు సమయానికేమి అందుబాటులో ఉండవట అందుచేత చెల్లిని ఇక్కడికి పంపించారు ఏం చేస్తాం సార్ కాదని ఎలా అనగలం? కాదంటే వాళ్ళకి కోపం రాదూ? చాలా కాలానికి తన గోడు వినడానికి మనిషి దొరికాడన్నట్టు చెప్పుకు పోసాగాడు అప్పారావు

హుఁ ఇతని మెత్తదనాన్ని ఎంత చక్కగా వాడుకుంటున్నారు వాళ్ళు పల్లెటూరన్న నెపంతో వాళ్ళకి కావలసిన ఖర్చును కూడా ఇతని పైనే రుద్దుతున్నారు పల్లెటూళ్ళలో పిల్లలు పుట్టడంలేదూ? మరి విచిత్రం అంతగా అయితే ఆవిడని నర్సింగ్‌హోములో జాయిన్ చేయొచ్చు కదా!

ఆలోచనల్లో జారిపోయాను

నా మౌనాన్ని మరోలా అర్థం చేసుకున్నట్లున్నాడు అప్పారావు

# మానవుడు

కాదనకండి సార్ ప్లీజ్ చెల్లికి ఇవాళో రేపో పురుడు వచ్చేటట్టుంది చేతిలో పైసా లేదు అన్ని దగ్గర్లా లేదనిపించుకొన్న తర్వాతే మీ దగ్గరికి వచ్చాను ప్లీజ్ సార్ ఇవి చేతులు కావు నా చేతులు పట్టుకుంటూ అన్నాడతను

చ అంత మాటనకండి మీకు తప్పక సహాయం చేస్తాను నా చేతులు విడిపించుకొంటూ అన్నాను

అంత మాత్రానికే అతని ముఖం కాంతివంతమయ్యింది

కానీ ఒక్క మాట అప్పారావుగారూ అప్పు ఇస్తున్నానని చెప్పడంలేదు మీ శ్రేయోభిలాషిగా చెప్తున్నాను ఏమీ అనుకోకండి మీరు లేనిపోని మర్యాదలు శుష్క సాంప్రదాయాలు పాటించడం మానేస్తే మంచిదని నా ఉద్దేశం

చూడండి మన ఆడపిల్లలకు ముద్దూ ముచ్చట చేయడం తప్పనను కానీ అది మనకు భారం కారాదు ఇలా అంటున్నానని ఏమీ అనుకోకండి గాని నిజానికి మీరు మీ చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేయడమే గొప్ప ఇంకా వాళ్ళకి పురుళ్ళూ పుణ్యాలూ ఎంత కష్టం చెప్పండి మీ బావగార్లకి ఫ్రాంక్‌గా చెప్పెయ్యడమే మంచిది వాళ్ళు అర్థం చేసుకుంటే అర్థం చేసుకోగలరు లేకపోయినా వాళ్ళపార్థం చేసుకున్నా మీకొచ్చే నష్టమేమీ లేదుగా!

రియాక్షన్ కోసం అప్పారావు ముఖంలోనికి చూసాను గానీ అతను తలదించుకుని ఉన్నందువలన ఏమీ కానరాలేదు

చూడండి మొత్తం మీ అప్పులెంతుంటాయి?

అయిదారు వేలు సార్

ఇంతేనా ఇంత చిన్న మొత్తానికే అంత డీలా అయిపోతారేం? అందరి దగ్గరా ఒదిగి ఉంటారేం? మీరంత మెత్తగా ఉండబట్టే అందరూ స్వారీ చేస్తున్నారు కొద్దిగా కఠినంగా ఉండడం నేర్చుకోండి సార్ లేకపోతే బ్రతకడం కష్టమవుతుంది ఈ లోకంలో చెప్పాను

అప్పారావు దీక్షగా గోళ్ళ వంక చూసుకుంటున్నాడు నేను చెప్పేది దీక్షగా వింటున్నాడనే అనిపిస్తోంది

మీ ఆదాయం ఇంప్రూవ్ చేసుకోడానికో ఉపాయం చెప్పనా? అన్నట్టు మీరాఫీసులో సాధారణంగా ఎంత సమయం వరకూ ఉంటారు? సమాధానం తెలిసినా కావాలనే అడిగాను

ఎనిమిదన్నరవుతూ ఉంటుంది సార్

మీటైము ఆరు వరకే కద ఎక్స్ట్రా ఎందుకుండడం? అదనంగా ఓ టీ ఏమీ దొరకడం లేదుగా! నే చెప్పినట్టు చేయండి ఆరుకే ఆఫీసు పని ముగించేసుకోండి ఓ గంట రెస్టు తీసుకోండి నాకు తెలిసిన రెండు దుకాణాలున్నాయి ఒక్కో దుకాణంలో గంటసేపు అకౌంట్సూ కరస్పాండెన్సూ చూసుకోండి నెలకు రెండు వందల వరకూ సంపాదన ఉంటుంది దానితో కొద్ది కొద్దిగా మీ అప్పులు తీర్చుకోవచ్చు ఏమంటారు?

అప్పారావు కృతజ్ఞతగా తల ఎత్తి చూసాడు కానీ అంతలోనే సందేహం ముంచుకొచ్చిందతనికి

కానీ సార్ ఆరు గంటలకే వెళ్ళిపోతే బాస్ ఒ ఊరుకొంటాడంటారా? ఆఫీసరుకి కంప్లైంటూ చేయడూ?

ఎందుకు చేస్తాడండీ కంప్లైంటు? తను ఆరింటి తర్వాత ఒక్క నిముషమయినా ఉంటున్నాడా? అలాగే మీరు కూడా ఆఫీస్ అవర్స్ అయిన తరువాత ఇంటికెళ్తే ప్రశ్నించే ధైర్యమెవరికీ లేదు


మరి పని పెండింగులో ఉండిపోతుందే

ఎవరి పని? మీ పని అప్‌టుడేట్ అని నాకు తెలుసు ఊరివాళ్ళ పనులు చేయవలసిన అవసరం మీకు లేదు ఎవరి పనులు వాళ్ళే చేసుకొంటారు భయపడకండి ధైర్యం చెప్పాను

మదనపడసాగాడు అప్పారావు

బహుశా వాళ్ళ దగ్గర తీసుకున్న అప్పుల మొహమాటమేమో మీది అయిదు వందలు కాదు పదిహేను వందలు ఇస్తాను సరేనా? ఆఫీసులో చిల్లర బాకీలు తీర్చేయండి ముందు నిలబడుతూ అన్నాను



అప్పారావు మెల్లగా లేచాడు

చాలా థ్యాంక్స్ సార్ ప్రపంచంలో ఉన్న కృతజ్ఞత నంతటినీ కుమ్మరిస్తూ వినయంగా చెప్పాడు

* * * *

రెండుకళ్లా కాలేజిలో ఉండాలి బావమరిది బి ఎస్సీ సీటు కోసం పాట్లు మరి సెలవే పెట్టెయ్యవచ్చు గానీ ఇంత చిన్న కారణానికి సెలవు వేస్ట్ చేయడం నాకిష్టంలేదు

ఎలాగోలా ఆఫీస్ టైమింగ్స్‌లో ఎడ్జస్ట్ కానిస్తే సరి

కానీ ఈ రోజు సర్దుబాటు కుదిరేట్లు లేదు చేతిలో పని ఇంపార్టెంట్ అయిదింటిలోగా ఆపీసరు గారి చేతిలో ఉండాలి సంతకం కోసం

ఈ రోజుగాని ప్రిన్సిపాలుని కలుసుకోకపోతే కాలేజి ఎటు గోవిందా! ఆ తర్వాత శ్రీమతిగారి కోపం భరించడం కష్టం

ఆపీసుకి డుమ్మా కొట్టెయ్యడానికే నిశ్చయించుకున్నాను

మరి పని

ఆ పనికేముందిలే గంటన్నర పని అప్పారావుని రిక్వెస్ట్ చేస్తే చేసి పడేస్తాడు

అప్పారావుగారూ కొద్దిగా ఈ ఫైలు పూర్తి చేస్తారా? సాయంత్రంలోగా బాస్‌కి అందజెయ్యాలి అవతల నాకేమో అర్జంట్ పనుంది ప్లీజ్ మాటలకి పంచదార పూస్తూ చెప్పాను

అప్పారావు ఫైలందుకొంటూ చిన్నగా నవ్వాడు

ఓ కె సార్ నవ్వుతూ చెప్పాడు

థాంక్యూ బయటి పరిగెట్టాను

అయినా ఈ మధ్య ఈ అప్పారావుతో అవసరాలు పెరిగిపోతున్నాయి మాట మాటకీ ఏదో కారణాల వల్ల ఎనిని అప్పుజెప్పాల్సి వస్తోంది ఎంత పెద్ద పనులలనిలే! గంటా అరగంటేగా

ఒక్కసారి కూడా నిరాకరించ లేదు మానవుడు

ఎలా నిరాకరిస్తాడులే! మనమిచ్చిన పదిహేనొందలు అతని దగ్గరుండగా కాదనడానికి ఎన్ని గుండె దమ్ములు?

నే చేసిన సహాయానికి ఇంతోటి చిన్న ఆపీస్ పని చేసి పెడితే అరిగిపోడులే అప్పారావు

సర్ది చెప్పుకుంటూ సైకిల్ తొక్కసాగాను

* * * *

డొక్కు సైకిలు డొక్కు సైకిలాని! ఓ స్కూటర్ తీసుకుంటే ఎంచక్కా రాజాలా ఉండొచ్చు కదా! మా ఆవిడ విసుక్కొంటోంది

నీ పాయింటు బాగానే ఉంది కానీ మరి డబ్బో సైకిల్ తుడుస్తూ చెప్పాను

డబ్బు ఎలా నిలవ వుంటుంది? మనం తీర్చలేని వాళ్ళందరికి అప్పులిస్తూ పోతూ ఉంటే పొగడిసింది ఆవిడ

ఆ విసురు ఎవరి మీదో నాకు తెలుసు

నేనిచ్చిన అప్పు ఒక్క అప్పారావుకే అది పదిహేను

## గాలిపుటలు

యాదృచ్ఛికంగా
అవుపించిన కవిని ఆపి
ఆలపించు కవిత
ఆలకిస్తా అన్నాను
నీ ఎదుట నించున్నాను కాని
నతో మాట్లాడాలంటే
నోరు పెగలటంలేదు
కారణం
నువు మూర్ఖుడివి
పైఎచ్చు
నాకంటే
ఎక్కువ తెలిసినవాడివి!
అన్నాడు కవి
వహ్వా అని
వ డి వెన్ను చరిచి
సంత గోలలోకి
జారుకున్నాను
సొంత లాభం
వెతుక్కుంటూ!

-కలువకొలను సదానంద

## మానవుడు

వందల రూపాయలే అందువల్లనే నేను స్కూటర్ కొనుక్కో లేక పోతున్నానంటే అంతకంటే అబ్సర్డ్ మరింకోటి ఉండదు

ఆయన అయిదు వందలడిగితే తగుదునమ్మా అని మరో వెయ్యి ఇచ్చారు సంవత్సరం దాటిపోతోంది ఇంతవరకూ అప్పు తీర్చే మాటైనా ఎత్తాడా మహానుభావుడు? నాకు కాపీ అందిస్తూ అన్నది శ్రీమతి

నిజమే అప్పు తీసుకుని ఏడాది దాటినా ఇంతవరకూ ఆ ప్రసక్తే ఎత్తలేదు అప్పారావు అసలు తీసుకున్న విషయమే మరిచిపోయాడేమో

ఈ రోజు ఆ విషయమెత్తాలి

లంచ్ అవర్లో అప్పారావు నడిగాను

రెండు మూడు నెలలలో తీరుస్తానని చెప్పాడతను

ఆ రెండు మూడు నెలలూ గడిచిపోయాయి కాని అప్పారావు బాకి తీర్చే ప్రయత్నంలో ఉన్నట్లు కనపడలేదు

రెండు మూడుసార్లు కనిపించినా ప్రయోజనం లేకపోయింది

దానికితోడు ఇంటిలో శ్రీమతి పోరు ఒకటి

ఆ అప్పారావు తీర్చడండీ మన పదిహేను వందలూ గంగపాలే! మిమ్మల్ని బాగా ఫూల్‌ని చేసాడు దాదాపు రోజూ ఇదే మాట

తరచి చూస్తున్నకొద్దీ ఆమె అన్న మాటల్లో నిజం లేకపోలేదనిపిస్తోంది

అప్పారావేదో దొంగ సాకులు చెప్తున్నాడే తప్ప అతని దగ్గర డబ్బు లేకపోయి కాదు

డబ్బు లేకపోతే ఈ ఏడాది కొత్త బట్టలు అవీ టెరికాటన్‌వి ఎలా కుట్టించుకుంటాడు?

డబ్బు లేకపోతే సెకెండు హేండుదే కావచ్చు సైకిలెలా కొంటాడు? డబ్బు లేకపోతే చెల్లెలి పెళ్ళి ప్రయత్నాలెలా చేస్తున్నాడు?

నా దగ్గరకొచ్చేటప్పటికి డబ్బు లేదని కుంటి ఎత్తులు

డబ్బు ఎగగొట్టడానికి ప్లానేమో?

పుణ్యానికి పోతే పాప మెదురయినట్లుంది పరిస్థితి

మెత్తనివాడిని ఏమీ చేయలేననుకొంటున్నాడు కాబోలు

నా తడాఖా చూపెట్టాలి

ఆవేశంగా ఆపీసులోకి అడుగుపెట్టాను

వెంటనే ఆపీసరు నుంచి ఎలుపొచ్చింది

మీరు ఈ రోజు రాత్రి అర్జెంటుగా హైదరాబాదు వెళ్లాలండి చెప్పాడు ఆపీసరు ఫైలు అందిస్తూ

సారీ సర్ నాకు క్యాంపులంటే పడదు తప్పించుకోవాలని అన్నాను

అలాగ అంటే కుదరదండి టిక్కెట్టు కూడా రిజర్వ్ చేయించేసాను శ్రీ పాదశాస్త్రిగారి నడిగి టి ఏ ఎడ్వాన్స్ తీసుకోండి ఎంతని? పది రోజులే కద మీవల్ల తప్ప మరింకొకరి వల్ల అవదీ పని జర్నీ ఎపరేషన్‌లో ఉండండి ఓ కె యు కెన్ గో మరి మాట్లాడానికింకేమీ లేనట్లు చెప్పాడు ఆపీసరు

చిరాకుగా బయటికొచ్చాను

నాకి క్యాంపులంటే తగని చికాకు సరైన తిండి నిద్రా ఉండవు హైఊళ్ళలో అయినా తప్పదు మరి

ఈ ఆపీసరుగాడు హిట్లరులా ఆజ్ఞ జారీ చేసేసాడు

ఏదో ఫైలు పట్టుకుని ఆపీసరు క్యాబిన్‌లోకి వెళ్ళబోతున్నాడు అప్పారావు

అతన్ని చూడగానే అర్జెంటుగా నా అప్పు విషయం గుర్తుకొచ్చింది రాస్కెల్ తప్పించుకొంటున్నాడు ఇవాళ వీడి నుంచి బాకి వసూలు చేసి తీరాలి

ఇదిగో అప్పారావు కరకుగా పిలిచాను

ఒక్క నిముషం సార్ దీని మీద సంతకం చేయించి వస్తాను చెప్పాడు

ఆ సంతకం విషయమలా ఉంచు నా బాకి ఎప్పుడు తీరుస్తావయ్యా నువ్వు గట్టిగా అన్నాడు

వచ్చే నెలలో చెల్లి పెళ్ళి సార్ ఆ తరువాత రెండు మూడు నెలలలో మీ బాకి పువ్వుల్లో పెట్టి తీరుస్తా

ఏంటయ్యా తీర్చేది? చెల్లెలి పెళ్ళి చేయడానికి డబ్బు ఉంటుంది కాని మా అప్పు తీర్చడానికి ఉండదూ' గొంతు పెంచి అన్నాను

మీరు ఆవేశంలో ఉన్నట్లున్నారు తర్వాత మాట్లాడుకొందాం కదలబోయాడు అప్పారావు

ఆగు వెళ్ళిపోతావేం? తర్వాత మాట్లాడుకోవడానికేం వుందయ్యా? నువ్వు నాకు బాకి ఉన్నావు అడుగుతున్నాను చెప్పు నా డబ్బుల మాటేమిటి? అతని చేయి పట్టుకొంటూ అన్నాను

ప్రామిస్ సార్ మీ డబ్బు త్వరలో తీరుస్తాను

బ్రతిమాలుతున్నట్టు అన్నాడు అప్పారావు

అప్పుడే చుట్టూ కొంతమంది ఆఫీస్ స్టాఫ్ గుమిగూడ్డారు

వాళ్ళని చూడగానే చిన్న ఊపు వచ్చింది నాకు

వీళ్ళందరికీ నేనెవరినో సరిగ్గాతెలియాలి

విలయతాండవం చేసి హీరోనయిపోవాల్సి

ఓహో . తీర్చొచ్చావులే పెద్ద మొనగాడివి ఎడాదిన్నరగా చూస్తున్నాను ఆర్నెల్లుగా అడిగి అడిగి నోరు నెప్పడుతోంది అయినా ఏం లాభం ఇదిగో అదిగో అని తిప్పి చంపుతున్నావ్ అయినా సిగ్గుండాలయ్యా మనిషి జన్మ ఎత్తాక ఎలాంటి అవసరంలో ఇచ్చాను నీకు ఎంత వేగంగా మరిచిపోయావయ్యా ఉద్రేకంలో ఊగిపోతూ అన్నాను

అప్పారావు నిశ్చేష్టుడై చూస్తుండిపోయాడు

ఇదిగో అప్పారావు ఇప్పుడే చెప్తున్నాను నువ్వు ఎలా తీరుస్తావో . ఏమో నాకు అనసరం నీ చెల్లి పెళ్ళి చేసుకుంటావో మానతావో! అదంతా నీ సొంత విషయం నా బాకీ మాత్రం నేను హైదరాదు నుంచి వచ్చేటప్పటికి తీర్చకపోతే మర్యాద ఉండదు జాగ్రత్త తీర్చకపోయావో నేను మనిషిని కాదు పెద్దగా అరిచి బయటికొచ్చాను

ముఖంలో నెత్తుటి చుక్క లేనట్టు నిలబడిపోయాడు అప్పారావు

బాగా ఇచ్చారండీ దోసు నన్ను స్తుతిస్తూ ఆఫీసులో కొందరు

చాతీ బోర్లు విడుచుకొని నడిచాను

★ ★ ★ ★

హైదరాబాదు నుంచి బండి రెండు గంటల లేటుతో క్షేమంగా మా ఊరు చేరుకొంది రైలు ప్రయాణం కలిగించిన చికాకుతోనే ఇంటికి చేరుకున్నాను ఇంటికి తాళం కప్ప వేళ్లాడుతుండడంతో కోపం వచ్చింది నాకు ఏ రాచకార్యాల పైన ఎవరింటికి పేరంటాని కెళ్ళిందో ఈవిడగారు?

పిన్నిగారు ఆస్పత్రికెళ్లారండీ తాళంచెవి నాకందిస్తూ చెప్పాడు పక్కింటి కేశవ

ఎందుకూ క్యాజువల్‌గా అడిగాను

మీ గోపికి-వారం క్రిందట ఏక్సిడెంటయ్యింది కదండీ అప్పట్నించి నాయుడిగారి హాస్పిటల్‌లోనే ఉంటున్నారండీ వాడింకా ఏదో చెప్తున్నాడు కానీ నాకు మరి వినపడలేదు

ఆఘమేఘాల మీద ఆస్పత్రికి పరిగెట్టాను

భగవంతుడా! గోపికి ఏమీ కాకుండా చూడు

ఒక్కగానొక్క నలుసు వాడి మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాను నేను వాడిని దూరం చేయకు తండ్రి

అయిదు నిముషాల నడకలో భయంకరమైన ఆలోచనలు

హాస్పిటల్లో ప్రవేశించగానే కనపడింది శ్రీమతి

వచ్చారా ఆనందంతో అంది

గోపి ఎక్కడ ఆదుర్దాగా అడిగాను

ఇద్దరమూ లోపలికెళ్ళాం

చైతన్యానికి ప్రతీకలా ఉండేవాడు మంచమ్మీద బ్యాండేజీలతో కడుపు తరుక్కుపోయింది ఆప్యాయంగా నుదురు స్పృశించాను

హి యీజ్ అవుటాఫ్ డేంజర్ డాక్టరు నాయుడు నా భుజంపై చేయి వేసి చెప్పి వెళ్ళిపోయాడు

ఎలా జరిగింది స్టూలుపై కూర్చుంటూ అడిగాను

చెప్పింది శ్రీమతి బాబు కాన్వెంటు నుంచి వస్తూండగా ఎదురుగా వస్తున్న స్కూటర్ సైకిల్‌ను తప్పించబోయి వీడిని గుద్దేసిందట బోలెడు దెబ్బలు తగిలి రక్తం చాలా పోయిందిట

మరి రక్తమెలా ఎడ్జస్ట్ చేసావ్ బత్తాయి పండు తొక్కలు ఒలుస్తూ అడిగాను ఆవిడని

నిజంగా మనం అదృష్టవంతులమండీ రక్తానికి పెద్ద సమస్య వచ్చి పడింది బాబుది ఆర్ హెచ్ నెగిటివ్ అట ఈ రక్తం ఉన్నవాళ్ళు చాలా తక్కువమంది కనీసం మూడు బాటిల్సన్నా కావాలన్నారు నారక్తం కలవలేదు బయట కేవలం ఒక్క రక్తం బాటిలే దొరికింది ఎంత డబ్బిస్తామన్నా మిగిలిన రక్తం సీసాలు దొరకలేదు ఆ రక్తం సరిపోయే మనుషులు దొరకలేదు ఎంత గాలించినా బాబు మరి దక్కడనే అనుకున్నాను నేను అన్ని ఆశలూ పోయాయి ఆ భయంకరమైన రోజుని చిత్రీకరిస్తూ కన్నీళ్ళు పెట్టుకుందావిడ

మరి నాకు టెలిగ్రామివ్వలేదేం? కోపంగా అడిగాను

మీరు అక్కడ చాలా హడావిడిలో ఉంటారని, మిమ్మల్ని కంగారు పుచ్చడమిష్టం లేక టెలిగ్రాం ఇవ్వలేదు అసలే బ్లడ్ ప్రెజర్ మనుషులాయె మీరు పరిస్థితి మరి అంతగా చేయి దాటిపోతే ఇద్దామనుకున్నాను నింపాదిగా అంది శ్రీమతి

ఆ తర్వాత గుండె దడ దడగా అడిగాను

నేనున్నానంటూ దేవుడిలా ముందుకు వచ్చారండీ అప్పారావుగారు అదృష్టవశాత్తూ ఆయన రక్తం సరిపోయింది తాను వీక్‌గా ఉన్నా సరే పిల్లాడు బ్రతకాలంటూ రెండు బాటిల్సూ ఇచ్చారు ఈ వారం రోజుల నుంచి వాళ్ళింటి నుంచే క్యారియర్ బోలెడు సేవలు చేసాడండీ ఈ జన్మలో తీర్చుకోలేమండీ ఆయన ఋణం మన బాబుని దక్కించాడు మనమే అనవసరంగా అపార్థం చేసుకున్నాం

శ్రీమతి చెప్తున్న మాటలు ఆ పైన నా చెవికెక్కలేదు

ఒక్క ఉదుటున బయటికొచ్చాను ఆమె పిలుస్తున్నా వినిపించుకోకుండా


ఎంత వేగం అప్పారావు ఇంటికి వెళ్తానా అనిపించింది


రిక్షావాడిని ఇంకాస్త వేగం పొమ్మన్నాను


అప్పారావుకి ఎంత త్వరగా క్షమాపణ చెప్తానా అనే ఆత్రుత

నేను చేసిన అవమానాన్ని పట్టించుకోకుండా నా ఇంటి దీపాన్ని కాపాడావయ్యా!

ఒక సిసలైన మానవుడిలా ప్రవర్తించావయ్యా నువ్వు





యస్ సి యన్-గుంతకల్లు

నా వయస్సు 18 సం లు నాకు ఆయాసము మరియు దగ్గు ఎక్కువగా వస్తున్నవి సైకిల్ తొక్కునపుడు పరిగెత్తునపుడు ఈ రెండు వ్యాధులు వస్తున్నాయి ఈ వ్యాధి చిన్నతనము నుండి వస్తున్నవి

రక్తంలో హిమోగ్లోబిన్ ప్రమాణం తగ్గినప్పుడు, ఊపిరితిత్తులలో కొన్ని రోగాలు ఉన్నా, వాటి వ్యాకోచం సరిగా లేకపోయినా ఇలా ఆయాసం వచ్చే అవకాశం ఉంది అలాగే హృదయపు కవాటాలలో లోటుపాట్లు ఉన్నా ఆయాసం వస్తుంది మీరు నిపుణులైన వైద్యులచేత పరీక్షింప చేసుకోవటం అవసరం

కె సి-పెద్దిపుట్లబైలు

నేను 28 సం ల పరిశోధనా విద్యార్థిని నేను జీవితానికి సంబంధించిన కొన్ని ముఖ్య విషయములలో ఎదురు దెబ్బలు తిని వేసారిపోయాను రానురాను నాకు ఆత్మస్థైర్యము ఆత్మవిశ్వాసము కోల్పోవుచున్నానేమోనని అనిపిస్తుంది నాకు నా చిన్నతనములో వున్న గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మేధాశక్తి లోపిస్తున్నట్లు అనిపిస్తుంది మాట్లాడేటపుడు కూడా ఉన్నట్లుండి ఆలోచన దెబ్బతింటున్నది కాబట్టి ఏదైనా చెప్పేటపుడు కూడా అపుడపుడు మాట తడబడుచున్నది ఒక పదానికి వేరొక పదము వస్తుంది అపుడపుడు నా భావానికి తగిన పదమే దొరకదు ఈ విధమైన మానసిక రుగ్మత నా కంటే ఉన్నతులతో మాట్లాడేటపుడు, స్త్రీలతో మాట్లాడేటపుడు వస్తున్నది ఈ విధమైన లోపము నాకు గత మూడేళ్ళగానే కనిపిస్తున్నది

మీరు తప్పకుండా సైకియాట్రిస్టులను కలవండి తప్పకుండా పై లక్షణం మందుల వాడకం నచ్చచెప్పటం మొదలయిన వాటి వల్ల తగ్గిపోతుంది

యస్ వి యల్ కె, బొబ్బిలి

నా వయస్సు 20 సంవత్సరములు నాకు పెళ్ళి అయి 15 నెలలు అయినది నాకు రొమ్ములు చిన్నవిగావున్నాయి అవి పెరిగేందుకు ఏమైనా మందులు వున్నాయా?

లేడీ డాక్టర్లను సంప్రదించి వారు చికిత్స చేస్తారేమో తెలుసుకోవటం మంచిది వీలయితేవారు మందులు వాడతారు

డి పి వి, సోంపేట

నా వయస్సు 16 సంవత్సరములు సుమారు రెండు నెలల నుండి నా క్రింద పెదవి వుబ్బినట్లుగా అనిపిస్తుంది పడుకొని లేచినంతనే వాచినట్లుగా వుంటుంది తరువాత కొంచెం తగ్గినట్లు వుంటుంది

ఫిజీషియన్లకి చూపించి వారి సలహా ప్రకారం హృదయ పరీక్ష, రక్త పరీక్ష చేయించుకుని అనీమియా మొదలయిన రోగాలు ఉన్నదీ లేనిదీ తీర్మానించుకోవాలి

యమ్ యల్ ఆర్-గుంటుపల్లి

నా వయస్సు 46 సంవత్సరములు నాకు 9 నెలల నుండి నడిచేటప్పుడు కళ్ళు తిరగటం ఒళ్ళు తిప్పినట్టుగా వుండటం ఒళ్ళంతా దడగా వుండటం కాళ్ళు చేతులు తేలిపోయినట్లు చాలా నీరసంగా వుంటున్నది పడుకొని వున్నప్పుడు కాని కూర్చొని వున్నప్పుడు కాని అలా అనిపించదు "ఏది నిర్వహణలో వున్నప్పుడు కూడా ఈ విధంగానే వుంటున్నది అప్పుడు నేను పరలోకంలో వున్నట్టుగా తాగిన వాడి లాగా వుంటుంది

మీరు అనీమియా అనే రోగంతో బాధ పడుతున్నారనుకుంటాను హిమోగ్లోబిన్ పర్సెంటేజ్, ఎర్రకణాల సంఖ్య, మల పరీక్ష మొ వి చేయించుకొని వాటి ఫలితాలను వైద్యులకు చూపించండి

ఇ డి ఐ-చిత్తూరు

నా వయస్సు 35 సంవత్సరములు నాకు అపెండిక్స్ ఆపరేషన్ జరిగి నాలుగు నెలలు అయినది ఉదయం కడుపులో మంటగా వుంటుంది ఆయాసం వస్తుంది డాక్టరును అడిగితే కొద్ది రోజుల తర్వాత తగ్గుతుందన్నారు కానీ తగ్గలేదు

పులుపు, కారం మొదలయిన వాటి వాడకం తగ్గించండి వ్యాయామం చెయ్యండి తప్పకుండా నెప్పి తగ్గిపోతుంది □

మేమందరం నీ ముందు అల్పులం

తల ఎత్తి సూటిగా చూడడానికి కూడా అనర్హులం

ఏ విధంగా నీ ఋణాన్ని తీర్చుకోను

ఏ ప్రకారంగా నా తప్పును కడిగివేసుకోను

అప్పారావు ఇంటి తలుపులు తెరచుకొనే ఉన్నాయి

అప్పారావుగారూ గొంతు వణుకుతుండగా పిలిచాను

అప్పారావు గదిలోంచి బయటికి తొంగి చూసాడు

ఒక్క నిముషం సార్ కూర్చోండి ఇప్పుడే వస్తాను

తాను చేసిన ఉపకారాన్ని ఎత్తి చూపుతూ,

## మానవుడు

మాటలతో నన్ను చిత్రవధ చేయడానికి ఏమేం అనాలో ఆలోచించడానికి వ్యవధి తీసుకుంటున్నాడా?

పదిమందినీ పోగుచేసి నా అల్పత్వాన్ని హేళన చేస్తాడా?

అననీ ఎన్నైనా అననీ నన్ను నిందించే హక్కు ఉందతనికి

కూర్చున్నానే కాని అసహనంగా ఉంది నాకు అతనికి క్షమార్పణ చెప్పేటంత వరకూ తేలికపడదేమో మనసు

చేతిలో గోధుమరంగు కవరుతో వచ్చాడు అప్పారావు

నేను లేచి నిలబడ్డాను

ఇదిగో సార్ మీ డబ్బు నిన్ననే మార్వాడి నుంచి తెచ్చాను అవసరంలో ఆదుకున్నారు మీరు

ఇంతకాలం ఆలస్యం చేసినందుకు క్షమించరూ

ఆ కవరు నా చేతిలో ఉంచుతూ చెప్పన్నాడు అతను

ఓ జీసెస్ కనిపిస్తున్నాడతనిలో నాకు

కాళ్ళే పట్టుకోవాలనుకొన్నాను కాని అంత పని చేయలేక అతనిని గట్టిగా వాటేసుకున్నాను

నా కళ్ళ నుంచి జారుతున్న కన్నీటి చుక్కలు అతని భుజంపై ధారగా పడుతూ అతని చొక్కాను తడుపుతున్నాయి □